# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 26   శనివారం 07- 9-2024   పేజీలు : 4   వెల రూ.- 3



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


## వ్యక్తిగత సమస్యలతో సతమతం

కానిస్టేబుల్ రమణారెడ్డి ఆత్మహత్య

గోదావరిలో దూకి బలవన్మరణం

కానిస్టేబుల్ శవం కోసం ముమ్మర గాలింపు




## హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా




## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు
# కేంద్రం చేయూత



### విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం

### సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్6 **మనవెలుగు**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాం తాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో


మిగతా 2లో


## తెలంగాణ ఉద్యమనేత
# జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

### జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

### నివాళి అర్పించిన హరీష్ రావు..జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్6 **మనవెలుగు**

తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం కన్నుమూశారు 52 ఏళ్ల బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్‌లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి


మిగతా 2లో


## 2 రెండు రోజులు
## తెలంగాణకు మరో వర్షసూచన

### పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం


### శాంతించిన గోదావరి..ఉరకలేస్తున్న కృష్ణమ్మ



హైదరాబాద్,సెప్టెంబర్6 **మనవెలుగు** గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ


మిగతా 2లో


## జగన్ లండన్
# పర్యటన వాయిదా ?





- డిప్లమాట్ పాస్‌పోర్ట్ రద్దు
- సాధారణ పాస్‌పోర్ట్ కోసం ఎదురుచూపు
- ఐదేళ్ల పాస్‌పోర్టు ఇవ్వాలని కోర్టుల పిటిషన్
- విచారణ సోమవారానికి వాయిదా


హైదరాబాద్,సెప్టెంబర్6 **మనవెలుగు**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మూడో తేదీన కుటుంబసమేతంగా లండన్ వెళ్లాల్సి ఉన్నా..ఆయన ఇంకా వెళ్లలేదు. ఏడో తేదీన వెళ్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి . కానీ ఆ రోజున కూడా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి కారణం పాస్ పోర్టు ఇంకా చేతిలోకి రాకపోవడమే. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న ఆయన


మిగతా 2లో


## ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

### ఉదారంగా విరాళాలు అందచేస్తున్న ప్రజలు




వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 7 సెప్టెంబర్2024


## హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

న్యూఢిల్లీ,సెప్టెంబర్6: హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి.
అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది.

## వ్యక్తిగత సమస్యలతో సతమతం

భద్రాచలం,సెప్టెంబర్6: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఓ కానిస్టేబుల్ భద్రాచలం బ్రిడ్జి పైనుండి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. కానిస్టేబుల్ డెడ్ బాడీ కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటున్నానని తీసుకున్న సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల వరదల్లో తన తండ్రితో పాటు ఇల్లు, ఆస్తిని కోల్పోయానంటూ కానిస్టేబుల్ రమణారెడ్డి చనిపోయేముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తెలిపాడు. తనకు కార్ యాక్సిడెంట్ జరిగిందని,
అప్పటినుంచి రాత్రిళ్లు అసలు నిద్ర కూడా పట్టడం లేదన్నాడు. శుక్రవారం ఉదయం దాదాపు పదకొండున్నర గంటలకు నుండి బ్రిడ్జి మూడవ స్తంభం వద్ద ఓ వ్యక్తి తన మొబైల్, చెప్పులు వదిలిపెట్టి భద్రాచలం బ్రిడ్జి పైనుంచి గోదావరి నదిలోకి దూకాడని ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు.
ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి పోలీస్ కానిస్టేబుల్ పిసి 597 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లూస్ టీంలో పనిచేస్తున్నారని ప్రాథమికంగా తెలుస్తోంది.కానిస్టేబుల్ రమణారెడ్డి సెల్ఫీ సూసైడ్ వీడియోలో ఏం చెప్పారంటే.. ఈ యాక్సిడెంట్ వల్ల నేను తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాను
గత 15 రోజుల నుంచి ఈరోజు వరకు ఒక్కరోజు కూడా నిద్రపోలేదు. మా కుటుంబం ఏదో విష వలయం చిమ్మినట్లు అనిపిస్తోంది.

## ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్



వాషింగ్టన్,సెప్టెంబర్6:అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం.డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్‌గౌడ్




హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.పీసీసీ అధ్యక్ష పదవి కోసం.. ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కీగౌడ్, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతోపాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోటీ పడినప్పటికీ అధిష్ఠానం ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ వైపే మొగ్గు చూపింది. పీసీసీ అధ్యక్షుడిగా జులై 7వ తేదీతో రేవంత్‌రెడ్డి పదవీకాలం పూర్తయింది. అప్పటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు జరుగుతుండగా.. శుక్రవారం అధికారిక ప్రకటన వెలువడింది.

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

(మొదటి పేజి (తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు



స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాల న్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయ యని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత



ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

# తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

(మొదటి పేజి (తరువాయి)



చాలాపోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటన్నారు. వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయానికి మాజీ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. హరీశ్ రావు వెంట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు. ఇదిలావుంటే జిట్టా బాలకృష్ణా రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి



వెంకట్ రెడ్డి బీఆర్‌ఎస్ నేతలు, జిట్టా అభిమానులు అడ్డగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు.

# తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

(మొదటి పేజి (తరువాయి)

శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ఎగువ నుంచి వరద తగ్గడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 42.2 అడుగుల వద్ద వరద ప్రవహిస్తుండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం రాత్రికి మరింతగా వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అలాగే తాలిపేరుకు ఎగువ నుంచి వరద వస్తుండడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లు కాగా.. ప్రస్తుతం 69.90 మీటర్ల మేర నీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది.
శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి
, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# జగన్ లండన్ పర్యటన వాయిదా ?

(మొదటి పేజి (తరువాయి)

పాస్ పోర్టును కోర్టులో సబ్ మిట్ చేయాల్సి ఉంటుంది. కోర్టు పర్మిషన్ ఇచ్చినప్పుడు తీసుకుని మళ్లీ సమయం ముగిశాక కోర్టులోనే సబ్ మిటీ చేయాలి. జగన్ 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన డిప్లొమాట్ పాస్ పోర్టుకు అర్హత సాధించారు. తన అసలు పాస్ పోర్టును రద్దు చేసుకుని డిప్లొమాట్ పాస్ పోర్టు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఎప్పుడు రాజీనామా చేశారో అప్పుడు డిప్లొమాట్ పాస్ పోర్టు ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది. దీంతో విదేశీ పర్యటనకు వెళ్లేందుకు జగన్ తనకు పాత పాస్ పోర్టును ఐదేళ్లకు పునరుద్ధరించాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ.. ఐదేళ్ల కాలానికి పాస్‌పోర్టు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఏడాది మాత్రమే చెల్లుబాటయ్యే పాస్ పోర్టును ఇవ్వాలని తెలిపింది. అయితే జగన్ ఈ ఒక్క ఏడాది పాస్ పోర్టుతో సంతృప్తి చెందలేదు. తనకు ఐదేళ్ల పాస్ పోర్టు కావాల్సిందేనని ఆయన పై కోర్టులో అప్పీల్ చేసినట్లుగా తెలుస్తోంది. దీనిపై విచారణ పూర్తి కాలేదు. సోమవారానికి వాయిదా పడింది. సోమవారం కోర్టులో వచ్చే తీర్పును అనుసరించి ఆయన విదేశీ పర్యటన తేదీలను ఖరారు చేసుకునే అవకాశం ఉంది. ఈ నెల ఇరవై ఐదో తేదీ వరకే సీబీఐ కోర్టు లండన్‌లో పర్యటించడానికి అనుమతి ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో ఉంటున్నారు. వారిలో ఒకరి పుట్టిన రోజు వేడుకల కోసం సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకున్నా... కోర్టు అనుమతి రాకపోవటం, పాస్ పోర్టు రెన్యూవల్ ఆలస్యం కాబోతుండటంతో మాజీ సీఎం జగన్ లండన్ టూర్ వాయిదా పడినట్లయింది. జగన్మోహన్ రెడ్డికి లండన్ వెళ్లడానికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఎందుకని.. వెళ్లి వచ్చిన తర్వాత కావాలంటే పొడిగింపు కోసం పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు కదా అన్న సందేహాన్ని టీడీపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి లండన్ వెళ్తే మళ్లీ తిరిగి వస్తారా లేదా అన్న అనుమానాలు కూడా టీడీపీ నేతలు వ్యక్తం చేస్తూంటారు. ఈ కారణంగా ఈ పాస్ పోర్టు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

## బాలకృష్ణ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



నల్గొండ ( మన వెలుగు ) సెప్టెంబర్ 06 :
టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, స్నేహశీలి, నిరాడంబరుడు, తనకు చిరకాల స్నేహితుడు ఆయన మా జిట్ట బాలకృష్ణారెడ్డి లేరు అనే కఠోర నిజాన్ని నమ్మలేకపో తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సారు...మా ఊరిని పట్టించుకోండి

- అస్తవ్యస్తంగా వెనిగండ్ల గ్రామ రోడ్లు
- పట్టించుకోని పాలకులు అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



నల్గొండ ( మన వెలుగు ) సెప్టెంబర్ 06 :
గ్రామీణ ప్రాంత రహదారులు అస్తవ్యస్తంగా తయారై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు , అధికారుల నిర్లక్ష్యం కరణంగా ప్రజలు ఈ రోడ్ల పై ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మండలంలోని చెక్ పోస్ట్ నుండి బంకాపురం వేనిగండ్ల రాజన్న గూడెం వరకు ఉన్న బీటీ రోడ్లు బాగా దెబ్బ తిన్నాయి రొడ్డుంతా గుంతలమయం గా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆసౌకర్యంగా మారింది. ఇనుప చక్రాలతో తీవ్ర నష్టం గ్రామాల్లో వ్యవసాయ పనులు కోసం ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను వినియోగిస్తు న్నారు.పొలంలో పనులు చేసిన అనంతరం ఇంటి వరకు ట్రాక్టర్లను చక్రాలతోనే రోడ్లు పై తిప్పుతున్నారు. ఇనుపచక్రాలు తిరిగిన చోట గీతలు పడి బిటలుగా మారుతోంది.మరో వాహనం బీటల మీదుగా వేళ్లేసరికి బీటీ రోడ్లు కూడా దెబ్బతిని ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అంతే కాకుండా రోడ్లు నిర్మాణాలల్లో నాణ్యతా పాటించక పోవడం కూడా రోడ్డు త్వరగా దెబ్బతినడానికి కారణమ వుతోంది. ప్రభుత్వం ఎంతో వ్యయం చేసి చేపడుతున్న పనులు నాణ్యత లేకుండా, నిబంధనలు పాటించకపోవడం వల్ల త్వరగా దెబ్బతింటున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు.రోడ్డు సరిగ్గా లేక పోవడంతో ఆర్టీసి సైతం గ్రమాలకు బస్సులు నడపడం నిలిపివేసింది.ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన పటించుకోడం లేదు అన్ని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే పాలకులు. అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు ఫ్రీడం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ చేయూత




మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 06 :
మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామం జెడ్ .పి.హెచ్.ఎస్.హై స్కూల్ వెల్లుల్ల లో చదివే కోకో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థిని.విద్యార్థులకు.ఫ్రీడం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ రెండు టీం లకు 30 డ్రస్సులను అందజేశారు ఫ్రీడమ్ హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షులు కుంట నరేష్ 11 వేల రూపాయలు అందజేశారు. అధ్యక్షుడు మారు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నతమైన చదువుతోపాటు శరీర ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు ప్రతి విద్యార్థి తనకు నచ్చిన ఏదో ఒక క్రీడను ఎంచుకొని ప్రతిభను చూపాలని అన్నారు కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు పిటి సార్ మరియు ఫ్రీడమ్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రాజు.మారుతి, మహేష్ .రాజకుమార్.దేవా.నగేష్, రమేష్ .తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

- పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సీపీఐలో చేరిక







భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 06 : ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని సిపిఐ పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలం గరిబ్ పేట గ్రామ పంచాయతి పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 60 కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల్లో చేరారు. ఈ మేరకు గరిబ్ పేట గ్రామంలో శుక్రవారం జరిగిన పంచాయితీ స్థాయి సమావేశం సందర్భంగా వీరికి నాయకులు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టంవచ్చినా వారికి అండగా నిలబడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఈ సమస్యలను అధిగమించేందు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరి చేయించిన నిధులతో రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యానని, పెండింగులో ఉన్న త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామస్థాయి నాయకత్వం కృషిచేయాలని త్వద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. నున్న లక్ష్మయ్య, యెనక భిక్షమయ్య, బత్తుల కొండయ్య, నున్న నగేష్, పద్దం సత్యం, మర్రి లింగయ్య, ఉప్పలయ్య, మర్రి మల్లికార్జున్ నేతృత్వంలో 70 కుటుంబాలు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, బి రాంబాబు, గణేష్, చారి, రాములు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కారుకొండ బౌద్ధ ధ్యాన మందిరాలను అభివృద్ధిలోకి తెస్తాం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 06 :కారుకొండ గుట్టలపై ఉన్న ప్రాచీన కాలం నాటి బౌద్ధ ధ్యాన మందిరాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ గుట్టలపై ఉన్న బౌద్ధ ధ్యాన మందిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధ్యాన మందిరాల విశిష్టత, చరిత్రను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనేక దశాబ్దాల క్రితం బౌద్ధ మతస్థులు ఏర్పాటు చేసుకున్న ధ్యాన మందిరాలు గుహలు ఎంతో ఆకర్షణగా ఉన్నాయని వీటిని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కారుకొండ గుట్ట పరిసరాల చుట్టూ రక్షణ కల్పించి సోలార్ లైటింగ్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తెస్తామని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నాటి ఆనవాళ్లను చెక్కుచెదరకుండా రక్షించడమే అందరి బాధ్యతని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు విరివిగా మొక్కలను నాటిస్తామని తెలిపారు. ఆయన వెంట లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీఓ శ్రీనివాసరావు,
బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ అధ్యక్షులు ఆంతోటి నాగేశ్వరరావు, అధ్యక్ష,కార్యదర్శులు కొచ్చర్ల కమలా రాణి,మారపాక రమేష్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, సింగరేణి డివైజిఎం బీభత్స, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం

## జిల్లా సలహా సంఘ సమావేశం




జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 06 :
భారత ప్రభుత్వం గర్భస్థ పిండ లింగనిర్ధారణను నేషేదించిందని, లింగ నిర్దారణ నేరం అని, ఎవరైనా లింగానిర్దారన చేసినా, అందుకు ప్రోత్సహించిన వారిపై చట్టరిత్య కఠిన చర్యలు, జరిమానా విదించడం, జైలు శిక్ష, కేంద్రం గుర్తింపు ను రద్దు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యండి . సమీయుద్దీన్ తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన, జగిత్యాల జిల్లా గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం- జిల్లా సలహా సంఘ సమావేశం జరిగంది.

ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లలో మొత్తం 73 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయి అని అందులో 13 డయాగ్నొస్టిక్ సెంటర్స్, 43 స్త్రీ వైద్యనిపులకు సంబందిచినవి కాగా మిగతా 17 వివిధ నైపుణ్య వైద్యులకు సంబందిచిన విగా తెలిపారు. జిల్లాలో ఆడ మగ పిల్లల జనన నిష్పత్తి గత సంవత్సరం వెయ్యి మంది మగ శిశువులకు 1005 వున్నట్లు తెలిపారు. లింగానిర్దారణకు అవకాశం ఉన్న అన్ని సెంటర్ల పై నిరంతరం నిగా వుంచడం తో పాటు క్రమానుగత తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు, తక్కువ లింగ నిష్పత్తి ఉన్న ప్రసూతి ఆసుపతిల్లో తనిఖీలు, అనుమానిత సెంటర్లలో ప్రత్యక్షంగా బెనిఫిశారీస్ తో క్రాస్ వెరిఫికేషన్ చేయడం లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, మండలాలు, గ్రామాలలో క్షేత్ర స్థాయి పర్యటన, సిబ్బందికి, ప్రజా ప్రతినిదులకు, అంగన్ వాడి, ఆశ కార్యకర్తలు, గర్భినులు, వారి కుటుంబ సభ్యులకు, వివిధ స్వచంద సంస్థల సభ్యులకు ఆడపిల్లల ప్రాముఖ్యత గూర్చివివరిస్తూ వారిని చైతన్య పరుస్తూ, లింగ నిర్దారణపరీక్షలు చేయకుండా వీరందరినీ భాగస్వామ్యులను చేయడం జరుగుచున్నదని తెలిపారు. ఎవరైనా గర్భస్థ లింగనిర్దారణ చేసినా, అందుకు ప్రోత్సహించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు వారి రిజిస్ట్రేసన్, రద్దు చేయడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రతీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ యాజమాన్యం వారి సెంటర్ ను ఆసుపత్రి సంస్థాపన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ప్రతీ అల్ట్రా సౌండ్ మిషన్ రిజిస్టర్ చేయించాలి. వాటిని వాడే రెడియాలోజిస్ట్, ప్రత్యేక నిపుణులు వారి పేరు నమోదు చేసుకోవాలి. స్కానింగ్ సెంటర్లో పేషెంట్ వేచి ఉండే స్థలం, స్కానింగ్ చేయు ప్రదేశం లో "లింగ నిర్దారణ నేరం, ఇచ్చట లింగనిర్ధారణ చేయబడదు, లింగనిర్దారణ చేసిన వైద్యుడు, వారి బందువులు అందరు" శిక్షార్హులు అని తెలుగు, మరియు ఇంగ్లీష్ బాషల్లో అందరికి కనిపించేలా పెద్ద బోర్డులు పెట్టాలని తెలిపారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ యజమాని కనీసం 90 రోజుల ముందుగా రేనివల్ కొరకు, స్పెసలిస్ట్ వైద్యుడు, మెషిన్, స్థలం మొదలగు వాటినిలో ఏమైనా మార్పులు ఉన్నచో కనీసం 30 రోజుల ముందు సంబందిత పత్రాలు సమర్పిస్తూ అప్లై చేసుకోవాలని తెలిపారు. గర్భినిలను స్కాన్ చేసే సమయంలో వైద్యుడు అతని పేరు బాడ్జ్ తప్పకుండా ధరించాలి, పేషెంట్ ను సంబందిత వైద్యుని రెఫరల్ స్లిప్ తప్పక అడుగాలి, గర్భిణి వివరాలు ఓ.పి. రిజిస్టర్ లో తప్పక నమోదు చేయాలి, సంబందిత ఫార్మాట్లో పేషెంట్ డిక్లారేసన్, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ తప్పకుండా నమోదు చేస్తూ ఆ ఫారం లను ఆన్ లైన్ లో నమోదు చేయాలని. నిబందనలు ఉల్లగించిన సెంటర్ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యన్ శ్రీనివాస్ , ప్రోగ్రాం అధికారులు డా. యన్. శ్రీనివాస్ ,డా. జైపాల్ రెడ్డి, డా .అర్చన, స్త్రీ వైద్య నిపుణులు డా. వోద్నాల రాజిత, రెడియాలోజిస్ట్ డా. సురెందర్ పిల్లల నిపుణులు డా. భీమేష్,ఇంఛార్జ్ డెమో కే .భూమేశ్వర్, ఆరోగ్య విద్య బోధకులు టి.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

